వేలౌసలిశలక్షము

13403

81

సీతాపతిశతకము

ఇయ్యది

సాహేబురాణ రామనకవిచే

రచియింపఁబడినది.

రెండవకూర్పు ౬00.

కాకినాడ,

శ్రీ సావిత్రీ ముద్రాక్షరశాలలో పులుగుర్త
వెంకటరత్నముచే ముద్రింపఁబడి, కాకినా
డలో బ్రకటింపఁబడియె.

వెల రు 2 అణాలు.

1910.

శ్రీ రస్తు.

సీతాపతిశతకము.

శ్రీ మద్భూమి సుతామనోహర దశగ్రీవాది నక్తంచర
స్తోమారణ్యకుఠార సర్వవిబుధ స్తోత్రైకసత్పాత్ర వి
శ్వామిత్ర క్రతువిఘ్నకృద్దనుజతీవ్రస్థేమ సంహారదే
వా మాంపాహి యటంచుసంతతము నిన్వర్ణింతుసీతాపతీ॥ ౧

శా॥ కళ్యాణప్రద సచ్చరిత్ర మునిహృత్కంజాతసంచార కౌ
సల్యాగర్భ సుధాబ్ధి శీతకరపాషాణస్వరూపాయితా
హల్యాశాపవిదూర సేవకనికాయాధార రక్షింపవే
కళ్యాణాచల చాపసన్నుత నమస్కారంబు సీతాపతీ॥ ౨

శా॥ లీలామానుషదేహ ఘోరరణకేళీ సంతతోత్సాహ ది
క్పాలవ్రాతకిరీట సంఘటిత శుంభద్దివ్యరత్నప్రభా
జాలాలంకృత పాదవారిరుహ సంసారౌఘగాఢస్ఫుర
త్కాలాంబోధరగంధవాహ జితదైత్యవ్యూహ సీతాపతీ॥ ౩

మ॥ పురుహూతోపలనీలగాత్ర వికచాంభోజ స్ఫురన్నేత్ర ని
ర్జరసందోహవిరోధియాధకుల దుర్వారాటవీ వీతిహో
త్ర రతీశ ప్రతిపక్షముఖ్య సురబృందస్తుత్య చారిత్రవా
సరనాధాత్మజమిత్ర నీకిదె నమస్కారంబు సీతాపతీ॥ ౪

మ॥ ప్రమదంబొప్పఁగ నీశుభాకృతిని హృత్పద్మస్ఫురద్రత్నపీ
ఠమునందుంచి నిరంతరంబు మదభీష్టప్రాప్తియౌనట్లు వా
క్సుమజాలంబులఁ బూజచేసెదను గైకోవే దయాసాంద్ర దై
త్యమదోద్రేక హరోగ్రసాయక సమూహా రామ సీతాపతీ॥ ౫

మ॥ తమి నానేర్చు తెలుంగు తేటపడ నందంబొప్పగా వ్రాక్ప్రసూ
నములన్ బొందికఁ గూర్చి నీకొసగెదన్ మత్తేభశార్దూలవృ
త్తము లింపారెడు పుష్పమాలికల చందంబొప్పఁగాఁ గాన్క నె
య్యమునన్ గైకొని ప్రోవు మీపలుకు తోడై వేగ సీతాపతీ॥ ౬

మ॥ పదసంఘుల్ గణవృత్తభేదవిరతి ప్రాసాదులూహించియున్
బదపద్యంబులు చెప్పఁ జొప్పెఱుఁగ నీపాదాంబుజధ్యాన మా
స్పదమున్ జేసి రచించెదన్ శతకమాచంద్రార్కమై ధాత్రినిం
పొదవం జేసియుఁ జిత్తగింపు కృపబెంపొందంగ సీతాపతీ॥ ౭

మ॥ పరుసంబించుక సోకలోహముపుడే బంగారమైనట్లు నీ
వర కళ్యాణగుణస్తవంబగుట నేవాఙ్మిశ్ర కబ్బంబునం
దరయం దప్పులు గల్గియున్న నవి యోగ్యంబౌచు నెల్లప్పుడున్
ధర జెన్నొందును గాక భక్తజనహృద్యంబౌచు సీతాపతీ॥ ౮

శా॥ కన్యావిక్రయులై ధనంబున కపేక్షం జెంది లోకంబునం
దన్యాయం బొడిగట్టుకోఁ దలఁచి దుర్వ్యాపారులూహింప సా
మాన్యప్రాభవ మిచ్ఛయించిరకటా మర్త్యాళి శిక్షింపలే
రన్యుల్ నీవు సహించి యుండుటకు చోద్యంబయ్యె సీతాపతీ॥ ౯

మ॥ తనయుల్ గల్గినఁ గల్గు సద్గతులు తథ్యంబంచుఁ బుత్రార్థులై
మును ధన్యుల్ మదిఁ గోరియుందు రిపుడీమూర్ఖాళి సత్కన్యకా
జననంబైనను విక్రయించెద మభీష్టప్రాప్తిగా ద్రవ్యమా
ర్జనగావించెదమంచు నెంతు రిది మేరా చూడ సీతాపతీ॥ ౧౦

మ॥ అనఘుల్ తొల్లి జగత్ప్రసిద్ధముగ కన్యాదానసత్పుణ్యమం
దనురక్తిం ధరఁ జేయుచుండి రిపుదర్పాపేక్షచే దుష్కృతం
బని డెందంబున లేక యాత్మభవ కన్యావిక్రయోల్లాసులై
మను దుర్మార్గుల శిక్ష సేయ విధిధర్మంబౌనె సీతాపతీ॥ ౧౧

శా॥ పాపంబుల్ దరుచయ్యె సజ్జనుల ప్రాబల్యంబు లేదయ్యె దు
ర్వ్యాపారాభిరతుల్ ధరన్ బలసి రన్యాయంబు హెచ్చయ్యె నీ
వే పాలింపక యున్న నెవ్వరికను న్సర్వందీనులన్ బ్రోచువా
రాపన్నావన ప్రోవవేతడవు సేయవద్దు సీతాపతీ॥ ౧౨

మ॥ తలిదండ్రుల్ సుతులన్నదమ్ములు కళత్రంబంచు నే వేళ మ
ర్త్యులతిభ్రాంతిని జెంది నిన్ మఱచి ప్రొద్దుల్పుత్తురయ్యో యముం
డలుకన్ బాములఁ బట్టగా నపుడు డాయన్వచ్చి వారింపఁగాఁ
గలరా వారెవరైన వట్టిభ్రమయౌఁగా చూడ సీతాపతీ॥ ౧౩

మ॥ బఱువై తోఁచ నసాధ్యమైన పని నీపైఁ బెట్టఁగా లేదు నీ
వరకాసైన ధనంబులో వ్యయము సేయన్ వద్దు నాకార్యమె
వ్వరితోనైనను దెల్పు సేయుమన దేవా వాగ్వ్యయంబౌటకే
జఱుపన్ జొచ్చెద వెట్లొసంగదవు మోక్షంబింక సీతాపతీ॥ ౧౪

మ॥ బఱువై తోఁచెను లేక నాదురితముల్ పాటించి చూడన్ మదిన్
వెఱపైయుండెనొ వేళగాదొ మది నీవే దిక్కుగా నమ్మి నే
డిఱుగన్ లేదొకొ యేమికారణము నాదీనత్వమున్ బాప వీ
వఱకైన న్వనజాసనప్రముఖ దేవస్తుత్య సీతాపతీ॥ ౧౫

మ॥ ధర నే జేసిన ఘోరపాపములనంతం బొందఁగాఁ జేయదే
వర నీకన్నను లేరు వేరొకరు గీర్వాణాళిలో నన్ను నా
దరణన్ దండధరోగ్రకింకరుల చేతం జిక్కఁగానీక నీ
చరణాబ్జంబుల చెంతఁ జేర్పుము నమస్కారంబు సీతాపతీ॥ ౧౬

మ॥ ధరపై బట్టుసఁ బొట్టకే నొకరి చెంతం జేరి యాచింపుచున్
దిరుగన్ జేయక రోగవేదనల నార్తిన్ బొందగానీయకీ
వరముల్ నాకిహమందొసంగి పిదపన్ వాత్సల్యమొప్పన్ భవ
చ్చరణాబ్జంబులు చూపు నమ్మితి నమస్కారంబు సీతాపతీ॥ ౧౭

మ॥ వలదన్నన్ వెనువెంటనే దిరుగుచున్ వారేమి వంచించినన్
దలపంపై మదిగుంది పొట్టకొఱకై తప్పొప్పులొప్పన్ సిరుల్
గలవారిం బతిమాలుచున్ దిరిగితిం గష్టాత్ములైనట్టి బీ
దలఁబుట్టింపఁగనేల ధాత పనిలేదా వేఱ సీతాపతీ॥ ౧౮

మ॥ అడవుల్ ద్రిమ్మరవచ్చు కాల్నడను రేలందు, న్మదింపాల్మచే
నుడుకైనన్ జోరవచ్చు బెబ్బులులు దామొండొంటితో బోరుచో
నడుమన్నిల్వగవచ్చు దిట్టముగనెన్నన్ గట్టిడౌలేమిచేఁ
గడగండ్లంబడరాదు మర్త్యులకు లోకంబందు సీతాపతీ॥ ౧౯

మ॥ సొగసౌవేలుపు కేనిటానిగనిగల్ జూపట్టు నెమ్మేనితో
నగవుప్పారెడు ముద్దునెమ్మొగముతో నాడెంపుహొంబట్టుశా
ల్జిగిమేనన్ వలెవాటుతో పుడమిచూలింగూడి తమ్ముండు గొ
ల్వఁగ నీవెన్నడువచ్చి నిల్చెదవు మ్రోలందండ్రి సీతాపతీ॥ ౨౦

మ॥ అడవుల్ ద్రిమ్మరఁబోతివో, గడుసులౌ నారక్కసుల్ మాయలన్
బొడకట్టం దెగటార్పనేగితివో నేర్పుల్ మీఱఁగా భక్తులె
క్కడ నిన్నాచినవారిచే మెసలలేకేచిక్కుతో, కాక యె
క్కడనున్నావది యేమి పిల్వఁబలుకంగారాదె సీతాపతీ॥ ౨౧

మ॥ దతిజేర్చంగలవాఁడ వీవనికదా దైన్యార్తులం ద్రౌపదీ
తరుణీరత్నము మత్తసింధురము సంతాపాంబుధిన్ మగ్నులై
మొఱవెట్టం గరుణించినాఁడవనుటల్ ముఖ్యంబుగా నమ్మి నీ
చరణాబ్జంబుల చెంతఁజేరితి నమస్కారంబు సీతాపతీ॥ ౨౨

మ॥ అడవిం గూరలు గాయలుం దిని యనేకాబ్దంబులన్నిష్ఠచే
బెడిదంబౌ తపమాచరించి నిను మెప్పింపన్ సమర్థుండఁగా
నడియాసంబడి యుంటిఁ బోర్తువని, కాదన్నన్ సరేకాని, చా
పుడదీమీఁద భవత్ప్రతిజ్ఞయని నే భావింతు సీతాపతీ॥ ౧౩

శా॥ గోటన్మీటఁగ వచ్చునట్టిపనికై కొండంత గాఁ జేసెదీ
పాటింకన్వినునీవు మోసిన నొనర్పన్నేవె ముక్జోటము
న్నీ కొంగొండలు దేల్చు కన్న బలువే నేవేఁడుకార్యంబు నా
మాటన్నన్వినసైపదింత తెలిపెన్ మర్మంబు సీతాపతీ॥ ౧౪

మ॥ ధరపైఁ బట్టుకుఁ బొట్టకై యొకని చెంతం జేరి యాచింపుచుం
దిరుగం జేసితి వింతె సద్గతిని జెందే మార్గమేమైన నా
కెఱుఁగం దెల్పక పోతివీవకట యో! యేమందు నాకర్మమో
కరుణే లేదో మొఱాలకింపవు పరాకా యింత సీతాపతీ॥ ౧౫

శా॥ నిన్నే నాళ్లని వేఁడుకొందెవరితో నే దెల్పఁగాబోదు లే
రెన్నన్ దీనశరణ్యులెవ్వరిక నీయీరేడు లోకంబులం
దన్నా! యెన్నటికింక దుర్దశలఁ బాయం దోఁచియున్నన్న సం
పన్నుం జేసెద వేమొ తోఁచదిఁకఁ దెల్పన్రాదె సీతాపతీ॥ ౧౬

శా॥ కాయల్పండ్లును మెక్కి కాననిరువుల్గాభీతి చేమానుసు
ల్డాయంబోయినఁ బాలుఁబోర్ఁత్రితుటు మెట్లాగెల్చె రాకాసులం
బాయంజాలని కూర్మివారలను జేపట్టంగ నేకాక, ము
న్నేయంజాలిరె వారలింతటిపనుల్ చింతింప సీతాపతీ॥ ౧౭

మ॥ తనయుల్సోదరులాత్మబంధులు సమస్తంబైనవారుండియుం
దనకుంబొల్పడు కర్మమెవ్వరయినం దప్పింపఁగాలేరు; శౌ
ర్యనిధుల్పాండవులుండియాద్రుపద కన్యారత్నమానిందు కో
ల్పునఁబ్రత్యర్థులచేత సిగ్గుపడదు గోల్పోలేదె సీతాపతీ॥ ౧౮

మ॥ అడుగంబోవుటకన్న లాఘవము కన్యాదానముంబోలి చొ
ప్పడుదానం బనృతంబుకన్న ఘనపాపం బర్థియాచించిన
న్వడిదానిచ్చుటకన్న గీర్తియును నెవ్వల్పొందుకన్న న్వ్రత
ల్పడమిన్నేవ్వ్రు తలంపనీకుసరివేల్పుల్లేరు సీతాపతీ॥ ౨౯

మ॥ ఎలమిందుర్జనుఁ డున్న చోటెఱిఁగి తా మే తెంతురెంతే దురా
త్ములు పొందొల్లరు సజ్జనోత్తమునితో ముఖ్యంబుగా ధాత్రి నీ
గలు దుర్గంధయుతప్రదేశమున కేగంజూచునే గాక సొం
పలరం గస్తురిచెంతకేల చనుయోగ్యంబెంచి సీతాపతీ॥ ౩౦

మ॥ అవివేకిమెఱుంగుఁ సజ్జనుని మర్యాదల్ రసజ్ఞుంబలె
న్నభివిసద్యోస్మృత శాకసూప మధురాపూపాది సద్వస్తు యో
గవిచారంబది జిహ్వకే తెలియుఁగాక న్నెడ్డుకెట్లబ్బునా
చవిఁదానెంతయుఁ గూడియుండినను గాసంతైన సీతాపతీ॥ ౩౧

మ॥ జగముల్ప్రోచెడు ప్రోడవైనను నిచ్చల్గొల్చునే నిట్లు నీ
చగతిన్బట్టుఁ బొట్టకైయొకరి పంచంజేరఁగాసైతి నే
నుఁగుపైనెక్కియు డిడ్డిఁదూరెడుగతి న్మమ్మోటికాగొప్ప కొ
ద్దిగణింపన్బనిలేదు నాకిఁకను నీదేకాని సీతాపతీ॥ ౩౨

మ॥ తురగస్యందన గంధసింధురభట స్తోమాతిదివ్యాంబ రా
భరణామూల్య సువస్తుసంపదలపై భ్రాంతుల్దలంప న్భవ
చ్చరణాంభోరుహ చింతనామృత రసాస్వాదోల్లసచ్ఛ్రీపరం
పరచేసెప్పెడు పుణ్యశాలికిఁ దృణప్రాయంబు సీతాపతీ॥ ౩౩

మ॥ అరవిందాసనుఁడాదిగాఁగఁ దృణపర్యంతంబు నీవైభవ
త్కరుణాపాంగ విలోకనంబునను లోకంబుల్తమింబ్రోచు నే
ర్పరివైయుండియు నన్ను మాత్రమొకనిం రక్షింపలేవా? యనా
దరణంజూచినఁ బ్రోచువారెవరు భక్తత్రాణ సీతాపతీ॥ ౩౪

శా॥ చోరుల్దారసమైనచో రిపుజనస్తోమంబు బాధించుచో
ఘోరంబౌ గ్రహచారదోషములు పైకొన్నట్టిచో భీతిచే
శ్రీరామా యని పల్కుమాత్రమున నార్తింబాసి పుణ్యాత్ముఁడై
చేరున్మోక్షము దండహస్తుని బురిన్జేరండు సీతాపతీ॥ ౩౫

శా॥ లేములొందినవేళ రోగములు జాలింబెట్టుచో ఘోరసం
గ్రామంబౌతఱి సర్పవృశ్చిక మహోగ్రవ్యాఘ్రభల్లూకము
ల్సామీప్యంబగునప్డు దొంటెని బిశాచవ్రాతముల్గన్న నీ
నామోచ్చారణగాదె మానవులకెన్నందిక్కు సీతాపతీ॥ ౩౬

మ॥ ఒకమాటెంచుక నేపు నీవిమల నామోచ్చారణాసక్తులౌ
సకలంకాత్ముల ఘోరదుష్కృత సమూహంబెల్ల వేగంబ కా
పికలై పోవుఁ దొలంగుఁ దుర్గతతు ల్వీడ్వడ్దరం జేగపౌ
సకలైశ్వర్యములం జెలంగుదురు భాస్వత్కీర్తి సీతాపతీ॥ ౩౭

మ॥ నెనరావంతయులేని వాఁడవుగదా నీవా జగన్మాత సీ
తనుదప్పించక యగ్నిదూఱుమన డెందంబొప్పియున్నట్టి నీ
శునసున్బల్కుడగండ్లపాల్పఱచుట గ్రొవ్వానె నిన్రివ్వజే
సినమేలేమిఁక నేటికిందెలియ వచ్చెన్గట్టు సీతాపతీ॥ ౩౮

మ॥ శ్రితకల్పద్రుమ నీదుచర్యలు మహాచిత్రంబులౌ భారతీ
పతికైనన్ ఫణిరాజుకైనను నుతింపన్శక్యమా దీక్ష జే
సితివౌ వేఁడినశత్రుమిత్రులనకన్ జేపట్టి రక్షింప; మా
కతఁడే సాక్షి విభీషణుండది నిజంబై తోఁచె సీతాపతీ॥ ౩౯

మ॥ శరణన్నన్గరుణింతువన్న పలుకుల్సత్యంబులం చెంచి నీ
మఱుఁగున్జేరితిఁ గల్లలయ్యెనిపుడా మాటల్నిజంబైన బ
ల్మఱు నేవేడిన నూఱకుండుదువె యేలా సేయఁగా లేని పె
ద్దటికంపుంబను లిట్లు పూనవలె భక్తత్రాణ సీతాపతీ॥ ౪౦

శా॥ బాలింబ్రోంది యొకప్పుడైనమదినెంచన్లేదు నిన్నూరకే
పాళింబిల్వని పేరటంబరిగి చక్కైగాసిచేనున్న ప్రో
గూలింబ్రోచితి యెంతవేఁడినను మొత్తాలించవేమిట్లు న
న్నీలాగుం విడనాడినన్గలదె మేలేమైన సీతాపతీ॥ ౪౧

మ॥ తనకైశ్వర్యముగల్గువేళ హితులన్దారిద్ర్యులన్బంధుల
న్గని కారుణ్యముతోడఁబ్రోచుచును లోకఖ్యాతిఁజెన్నొందిస
జ్జనుఁడైచాలగ ధర్మకీర్తులెలమి న్సంపాద్యముల్సేయనే
ర్చువరుండే ఘనుఁడుర్వినీకృపను బాత్రుండౌను సీతాపతీ॥ ౪౨

మ॥ కపటస్నేహముచేసినమ్మికలు వక్కాణించికార్యార్థులై
యాపలాలింపుచుఁ గార్యమైనతఱి మేలూహింపకేకిన్కచే
నపుడే లేనినెపంబులెంతురెడ సేయంజూని దుర్మార్గులా
చపలస్వాంతుల నమ్మికొల్చినను మోసంబౌను సీతాపతీ॥ ౪౩

శా॥ నీకళ్యాణగుణస్తవంబుమదిలో నిక్కంబుగావించు సు
శ్లోకుల్వంకజబాంధవాత్మజభట స్తోమంబుచేబాధ పా
ల్గాకంగాంచన గర్భముఖ్యసురవర్గంబందగాలేని నీ
లోకంబందు సుఖించియుందురను పల్కుల్వింటి సీతాపతీ॥ ౪౪

మ॥ పరమేష్ఠిప్రముఖామరుల్మనములో భావింపఁగాలేని నీ
వరయన్మానవ రూపుదాల్చుతఱి భృత్యామాత్యసన్మిత్రవై
ఖరులన్జేరి నిరంతరంబు గడువేడ్కంగొల్చుచున్నట్టి వా
నరులే నోములునోచినారొ తొలిజన్మంబందు సీతాపతీ॥ ౪౫

మ॥ వ్రతముల్దానజపాగ్నిహోత్రములు దేవబ్రాహ్మణారాధన
ల్గ్రతువుల్మంత్రరహస్యముల్సకల సత్కర్మంబులన్నీవనే
నితరంబేమి యెఱుంగ వేఱొకటి నిన్నీరీతిగా నమ్మితిం
శ్రితకల్పద్రుమ యట్లుబ్రోచెదవొ నీచిత్తంబు సీతాపతీ॥ ౪౬

శా॥ చెంతంజేరినఁగూర్మిలేక యిటు గాసింబెట్టుటల్పాడి సా
మంతంబే మనవచ్చు నిన్నిఁక మహాత్ములోఁకువ వారిపైఁ
బంతంబేమిటికయ్య! "పిచ్చుకపయిన్బ్రహ్మాస్త్ర" మన్నట్లు నా
వంతల్దీర్చు మొఱాలకించుమిఁక దేవా! వేగ సీతాపతీ॥ ౪౭

శా॥ నిచ్చల్బాయక కొల్చి యూరకయపోనిచ్చెన నేతోఁచెనా?
గచ్చుల్మానుము నిన్ను సేవదల లోకఖ్యాతిగాఁజాటి ని
న్రిచ్చన్బెట్టకమాన నమ్మము యదార్థంబింతయు న్నేర్పుచే
నిచ్చేదారిఁక లేదు వేఁడిన ఫలంబేమయ్య సీతాపతీ॥ ౪౮

శా॥ కాసీజాలని మానవాధములపైఁ గబ్బంబులం జెప్పినన్
గాసింబొందుట మాత్రమే కలుగు నా కామ్యార్థముల్దోఁచదా
కాసంతైనను సత్కవీంద్రులకు భక్తత్రాణ నిన్గొల్చి నీ
దాసుల్గాకయ భోగమోక్షములు సాధ్యంబౌనె సీతాపతీ॥ ౪౯

మ॥ అరయన్దుర్జనుఁడొక్కవేళను మహాహంకారుఁడై యూరకే
పరుషోక్తుల్మది నొవ్వఁబల్కెనని సంభాషింతు రావానితో
ధర పైసజ్జను లెందునైనను యదార్థంబెట్లనం గుక్క కా
ల్గరువంగ్రిమ్మర దానికాల్గఱవ యోగ్యంబౌనె సీతాపతీ॥ ౫౦

మ॥ ఉపవాసంబులు తీర్థయాత్రలును మంత్రోపాసనల్ ఘోరమౌ
తపముల్సేయఁగ నేలగాసి బడిమర్త్యశ్రేణులుర్విన్వృథా
చపలత్వంబులుమాని నిచ్చల మనీష నిన్ను సేవించి మో
క్షపదంబందఁగ రాదె నూత్నమున భక్తత్రాణ సీతాపతీ॥ ౫౧

మ॥ ఇనవంశోత్తమ విన్నపంబొకటి నీవీరీతి నామీఁదికి
న్కనుమున్నాడినయట్టినీ ప్రతినమానంబూనినావేమొ వ
ల్దనువారెవ్వరు నిన్ను సంద్రిమొడికం బైమేర తాఁదప్పి వ
చ్చినవారింపఁగ నేరికిందరము నీచిత్తంబు సీతాపతీ॥ ౫౨

మ॥ ఇదిపుణ్యంబిది పాపమంచుమది నూహింపంగనీదెవ్వరిం
గదియన్ద్వేష మొనర్పఁజేఁబడుపనుల్గానీదు మర్త్యాళి కా
పదకున్మూలము ఛీదరిద్రము భరింపఁజాలఁగేలోన్మదవ్వఁ జే
సెదనాచెంతకుఁజేరకుండనిపుడే శిక్షించు సీతాపతీ॥ ౨౩

మ॥ అరవిందాప్తకులంబుపావనము సేయంబత్తికంఠాదిము
త్క్రూరదైత్యాళినిసంహరింపనిజ దాసశ్రేణులంధాత్రిపైఁ
గరుణందీక్ష యొనర్చిపోవగను సంకల్పించి కౌసల్యక
బ్బురమొప్పన్గొమరుండవైతివి జగంబుల్మెచ్చ సీతాపతీ॥ ౨౪

మ॥ ధరపైనల్పున కొక్క వేళవిధివాశ్రితంజేసి ప్రాప్తించినన్
సిరిదాసంతతభాగ్యశాలిగతి రంజిల్లంగనెట్లబ్బు బం
గరుతోఁగూర్చినపల్గురాతికిని జొక్కంబైనవజ్రంపు సొం
పరయంగల్గునె యించుకంతయిన తథ్యంబెన్న సీతాపతీ॥ ౨౫

శా॥ అక్షీణోగ్రతపోబలంబునను దైత్యశ్రేణులెంచంసహా
సాక్షాదిక్రతుభుక్సమూహమతి దైన్యస్వాంతులై మ్రొక్కనం
రక్షింపంగనేకరూపములఁ జిత్రింబొప్పఁగాదాల్చి యా
రక్షోవీరులసంహరించితివి శౌర్యస్ఫూర్తి సీతాపతీ॥ ౨౬

మ॥ రవివంశంబునఁబుట్టిశంకరుధను ర్భంగంబుగావించి దా
నవసంహారముఁజేసినిర్జరుల నానందంబునందేల్చిభూ
రివిభూతింజెలువొందిభక్తులను ధాత్రింబ్రోవ శ్రీరామమూ
ర్తివి నేనెంతటివాఁడనీమహిమ వర్ణింపంగ సీతాపతీ॥ ౨౭

మ॥ బహుజన్మంబులనుండిచేసిన మహాపాపంబులన్బాపఁగా
గ్రహదోషంబులడంప దుస్సహదరిద్రవ్యాధులన్ ద్రుంపఁగా
నిహసౌఖ్యంబులొసంగిభక్తుల మనంబింపొందజేయన్రఘూ
ద్వహ! నీనామజపంబెచాలు నిముషార్ధంబైన సీతాపతీ॥ ౨౮

శా॥ ధీరుండై భవబంధముల్దునిమి ధాత్రిం బూజ్యుండై సంతత
శ్రీరంజిల్లు మనీయనుగ్రహము సజ్జైనొంది యాపిమ్మట
న్జేరుం మోక్షపదంబు శాశ్వతముగా సిద్ధంబు వైవస్వత
ద్వారం బెన్నఁడుఁ దేరిజూడఁడు భవద్భక్తుండు సీతాపతీ॥ ౫౯

మ॥ ధర నావంటి మహాపరాధుఁడిఁక మర్త్యశ్రేణిలో లేఁడు ని
ర్జరులెన్నంగను నీకుమించ నిక నార్తత్రాణదీక్షాధురం
ధరులైనన్ మఱిలేరు సత్యమిఁక నీదాసుండనై " యన్యథా
శరణం నాస్తి " యటన్న న్యాయమున నిచ్చల్గొల్తు సీతాపతీ॥ ౬౦

శా॥ ఆర్తత్రాణకళాప్రవీణుఁడవు నీవంచున్ మదిం దోఁచె నా
ధూర్తత్వంబు సహింప నెవ్వరు సమర్థుల్గారు నీకన్న నేఁ
" గర్తవ్యం మహదాశ్రయం " బనెడు వాక్యం బెంచి నిన్ గొల్చెద
న్మార్తాండాన్వయ వార్ధిశీతకర సన్మన్నించుము సీతాపతీ॥ ౬౧

శా॥ వింటిన్నీ సరివేల్పు లేఁడని జగద్విఖ్యాతిగా నన్ను నీ
బంటున్ గాఁ గృపఁ జూడుమంటి సురలం బ్రార్థించ లేనంటి నా
కంటెన్ లేరు మహాత్ములంటి నిజభక్తత్రాణ నీదీక్షను
మ్మంటిం కేమని విన్నవింతు సెలవీయన్ రాదె సీతాపతీ॥ ౬౨

మ॥ మురువౌ పచ్చల తాళి కీల్కడియ ముల్మొత్తంపుఁ జౌకట్లు నుం
గరముల్ బావిలి రావిరేకయును వేడ్కం దాల్చి కౌసల్యముం
దరబల్ముద్దులుగుల్కు పల్కులును జోద్యంబొప్పఁగా నాడు నీ
చిరుపాయంబొకనాఁడు చూపు మదిరంజిల్లంగ సీతాపతీ॥ ౬౩

శా॥ చుంచల్లాడఁగ రావిరేక గదలం జోద్యంబుగాఁ గల్లుగ
ల్లంమంగజ్జెలు పాదపద్మముల మోయన్ మ్రోల నన్నెత్తుకో
మ్మంచుం జిందులుద్రొక్కుచుం జనని కాహ్లాదంబు గావించు నా
చంచద్బాల మనోహరాకృతిని నిచ్చల్గొల్తు సీతాపతీ॥ ౬౪

మ॥ నిడుపౌచేతులుముద్దునెమ్మొగము వన్నెల్గుల్కునెమ్మేనుసొం
పడరంగొప్పకనుంగవ న్స్వేడఁదలో మ్మందంబువీక్షించిముక్త
జడదారుల్మదిమోహమందిరఁట యీసాకారసనీరూపమె
న్నఁడునాకన్నులనిండఁజూచి మదిసానందింతు సీతాపతీ॥ ౬౫

మ॥ తొలినిన్వేఁడినవారలా నిరపరాధుల్నేనుగానైతిసా
యలనీవంచనగంటిదూఱఁ బనిలేదోగానితప్పొప్పులుం
గలవారెవ్వరు లేరునేనొకఁడనే గాఁబోలునీకంతగా
బలునైయుండిన మానెనేమైన మాబాగింక సీతాపతీ॥ ౬౬

మ॥ అలదుంగెఁజిగిలాగునైన నడికట్టుందంబుగాగట్టియు
న్విలుగోలంగయిబూనిఁజత్త్రిక ఠీవిందాల్చితమ్ముండునీ
వలనాఁడామునిజన్నముం గడపి యాహ్లాదంబుతో నేగునీ
చెలువంబెట్టిదొ చూపునామనసు రంజిల్లంగ సీతాపతీ॥ ౬౭

మ॥ మొదలంటందెగమొత్తెదంగొలల గుంపుల్ లేములంబట్టిపైఁ
బదియంగొట్టెద నల్కదీఱజమునిం జక్కాడెదంగొల్లపె
ట్టెదవేల్పుల్ దొరసంపదల్నలువ నూడింతున్నిజంబంచునే
మ్మదిలో నెంచెదనీయనుగ్రహము సంపాదించి సీతాపతీ॥ ౬౮

మ॥ జరగంజొచ్చెదినంబులయ్యయొ వృథాసంసారమోహంబుని
న్మఱవంజేయును మోసపుచ్చుట నిజంబానెప్పుడో పాముతో
సరసంబయ్యెనుదీని నేస్తమిఁక నేచందంబునంబాయునా
తరమాతప్పకొనంగనీ కరుణచేతంగాక సీతాపతీ॥ ౬౯

మ॥ కదలన్నీయవుమోహపాశములునీ కళ్యాణనామంబునైఁ
గుదురైనిల్వదుమానసంబడఁగ దీక్షుద్బాధసంభ్రమ
ల్వదలంజాలవువీనితోఁ బెనఁగఁ జాల న్వింతసంసారపుం
గుదెనాకుత్తుకకేలకట్టితివి నాపందోడు సీతాపతీ॥ ౭౦

మ॥ అలుకాపిల్వఁగఁ బల్కవేమిది పరాకైయుంటివా లేక బీ
దలమాటల్చెవిసాటవా నెనరులేదా కాక కార్పణ్యమా
బలువాప్రోమట కెవ్వరుఙ్ మనవి దెల్పంజాలరా తీఱదా
తెలియంజెప్పవెఱాన నెందుకిఁక సందేహంబు సీతాపతీ॥ ౨౧

మ॥ ధరణీపుత్త్రి నిజాంకపీఠమున నుద్యద్భక్తి వాతాత్మజుం
డరయన్రొమ్మలను భాగ్యభాగముల నాహ్లాదంబున
న్సోదరుల్సారదిన్నల్గడలందునందమెసఁగన్సుగ్రీవనక్తంచరే
శ్వరతారాసుత ఋక్షునాయకులుఁగొల్వన్ రత్నపీఠంబునన్
గరమొప్పన్జెలువొందు నిన్నుఁగన నెన్నండబ్బు సీతాపతీ॥ ౨౨

మ॥ కలకాలంబును జీతబత్తెములకై కాంక్షింపకేఁగొల్వనీ
పలుకేబంగరుగాఁగజేసితివి యేపాటింక చాలెప్పుడో
నిలువంబెట్టక ప్రోతువా యిఁకను కానీయెట్లుతప్పించుకోఁ
గలవో చూచెద బంటుపంతమిది భక్తత్రాణసీతాపతీ॥ ౨౩

శా॥ సామంతుండవె శాంతమూర్తివె కృపాస్వాంతుండవే ధాతవే
సామాన్యుండవుగావు నాదుదురదృష్టంబెట్టిదో నీకయో!
నామీఁదంగృపబుట్ట నీదు నిను బోనాడంగరాదింక సు
త్రామస్తుత్యపదారవిందయుగ భక్తత్రాణసీతాపతీ॥ ౨౪

శా॥ చేపట్టందగు నమ్మినందుకిఁక నీచిత్తంబుపోరాడగా
నోపంమ్రొక్కితి వేఁడుకొంటి గుఱిగానుంటింతుదిందూఱితిం
నాపైనిప్పటికైన నీనెనరు గానంరాదు నీకింతగాఁ
గోపంబుండిన నిల్వజాలుదురె భక్తుల్రొమ్మలసీతాపతీ॥ ౨౫

శా॥ ఎన్నాళ్లయ్యెను గొల్వబట్టి యొకనాఁడేమంచు మాటైన న
న్నన్నావో మొగమైనఁజూపితివె డాయన్వచ్చితో లేక సం
పన్నుంజేసితొ తెల్పవేమనుట కోపంబైన నన్నింతక
న్నన్నీ వేమిఁకఁ జేతువైన సరే దీనత్రాణసీతాపతీ॥ ౨౬

శా॥ నామీఁదన్ గృపలేదు నీకు నెనరున్నం బ్రోవనాకారణం
బేమో కాని వృథాపరాధి నగునన్నీ దుర్దశాంభోధివీ
చీమధ్యంబున ముంచియుంచితివి నాచే నేమగున్నీ తలం
పేమో తోఁచదు నమ్మియుండినఫలం బింతయ్యె సీతాపతీ॥ ౨౭

శా॥ కాయల్గాసెను మ్రొక్కి చేతులెపుడుం గైవారముల్సేయఁగా
నాయెన్ జాలదినంబులిప్పటికి నెయ్యంబేమియుంలేకయే
పోయెన్ జిత్తము వచ్చుటెన్నటికిఁక న్బ్వచ్చంబు నామీఁద నా
న్యాయంబయ్యెనె నమ్మియున్న నను బోనాడంగ సీతాపతీ॥ ౨౮

మ॥ మును నీ డెందము వెన్నవంటిదిపుడేమో కాని నేనెంత వే
డినఁ గాసంతయు నేటికింగరఁగకుండెన్ సత్కృపాంబోధివీ
వనుచుం గొల్చితి నింత నిర్దయను బాయం దోఁచు చందంబెఱుం
గను నీ వక్కఱ సేయకున్న నెవరింకం బ్రాపు సీతాపతీ॥ ౨౯

మ॥ నిను నే నమ్మకఁ గొల్వనో తలఁపనో నీమాటలేమైన నే
విననో లాఁతులఁ గొల్వఁ బోయితినొ నీ వేదిక్కుఁ గాఁ జూడనెం
ల్లను నీయాజ్ఞను మీఱియుండితిను జాలంబేమి నా నేరమే
మనుచుం బ్రోవవు తెల్పు నీకిదియసాధ్యంబైన సీతాపతీ॥ ౩౦

మ॥ నిను సేవింపుచునుండఁగా సిరులు రానీ లేము లేవచ్చి పై
కొననీ మేలోనగూడనీ గ్రహగతుల్గుందింపనీ రోగ వే
దనలే జాలియొనర్పనీ విను మహాత్మా నీ ప్రసాదంబిదే
యనుచుం భావనజేసి డెందమున నాహ్లాదింతు సీతాపతీ॥ ౩౧

శా॥ కాయంబెన్నఁగ నీటిబుగ్గ యిది నిక్కంబెన్నఁగాఁ జంచల
ప్రాయంబుల్సిరులెంచి చూడఁగ యదార్థంబింక సంసారమా
మాయానాటకమేది నిల్కడ వృథా మర్త్యాళికెందున్ సుఖో
పాయంబేమియు గానరాదదియె మా బాగన్న సీతాపతీ॥ ౩౨

మ॥ సిరులీజాలుదురో మనోరథముల స్సిద్ధింపఁగాఁజేతురో
గుఱిగాన మ్మి నితండటంచు మదిలోఁగోరంత చింతింతురో
కరుణంబాములకడ్డమయ్యెదరొ మోక్షంబిత్తురో తోఁచదీ
నరులన్వేఁడెదరేల సత్కవులు దీనత్రాణసీతాపతీ॥ ౪౩

శా॥ అన్నా విన్నపమైన గైకొనవు డాయన్ రావు నీమూర్తి నా
కన్నుల్వల్లఁగఁ జూపవెన్ని దినములైవారముల్చేసినన్
నిన్నే లాగున నమ్మవచ్చునకటా! నిష్కారణంబూరకే
నన్నీలాగునఁ బాములన్బరచుటే న్యాయంబుసీతాపతీ॥ ౪౪

శా॥ ఓదీనావన! యోపురాణపురుషా! యోచించితార్థప్రదా
యోదైత్యాంతక! యోదయాజలనిధీ! యోసూర్యవంశాగ్రణీ!
యోదుర్గోషవిదూర! యోరఘుపతీ! యోలోకసంరక్షకా!
నాదీనోక్తులఁ జిత్తగింపుమిప్పుడైనంగాని సీతాపతీ॥ ౪౫

మ॥ ఘనులాతొల్లిటిసత్కవీంద్రులవలె న్గబ్బంబులం జెప్పి నే
నిను మెప్పింపఁగ లేనిమాటనిజమే నెయ్యంపులేఁబ్రాయపుం
దనయుండాడినమాటలన్నె నరురాదా తండ్రికెందైన న
ట్లనుకంపామతి నాకవిత్వమున కాహ్లాదించుసీతాపతీ॥ ౪౬

మ॥ తడవాయెన్ నినుఁగొల్వఁ బట్టిదయలేదా పిల్చితేపల్కవే
న్నఁడు నాముచ్చటదీఱఁగా నెదుటఁగానన్ రావునన్నింతక
న్నడసేయన్ వలదిప్పుడేదెలుపుమీ నానేరమేమున్నదో
తడయంరాదది యాసలేటికిఁక భక్తత్రాణసీతాపతీ॥ ౪౭

మ॥ సకలస్థావర జంగమంబులనుసూక్ష్మస్థూలరూపంబులై
ప్రకటంబొప్పఁ జరించు కేవల పరబ్రహ్మంబవైనట్టి నీ
వకకల్పద్రుమ! నాతరంబగునె నిన్ వర్ణింపఁగాఁ జందమా
మను నూల్వోగనురీతిగాక పరికింపన్శక్తి సీతాపతీ॥ ౪౮

మ॥ తనువు ల్సంపదలెల్లకాలమును నిత్యంబంచు మోహాంధులై
జను లేవేళను నిన్నెఱుంగకయ, సంసారాంధకూపంబున
న్మునుఁగంజొచ్చెదరింతె నిన్నెఱుఁగ రేమోకాని నీమాయయో
మనుజశ్రేణులకర్మమో తెలియ దా మర్మంబుసీతాపతీ॥ ౮౯

మ॥ దయ నీకెన్నఁడు వచ్చునోయని మహాత్మ చాలఁగ న్వేట్టియుం
టి యదార్థంబిఁక నైననుం గరఁగదా డెందంబు నీమాటకే
మయినందూఱితినా యనాదరణ సేయం గారణం బేమి నా
పయి నీకేమిటికింత బెట్టిదఁపు గార్పణ్యంబుసీతాపతీ॥ ౯౦

శా॥ క్రూరస్వాంతు లసత్యవాదులు కృతఘ్నుల్నీచసేవారతు
ల్దారాపుత్రవిహీనులంధులు పరద్రవ్యాపహారుల్దురా
చాల్నిర్ధనులై జనింతురు ధరన్జన్మాంతరంబందు ని
న్నారాధించని దుష్కృతంబునను మర్త్యశ్రేణిసీతాపతీ॥ ౯౧

శా॥ ధీరస్వాంతులు సూనృతవ్రతులు వరిష్ఠుల్సత్కీర్తి వి
స్తారుల్స్వభుజపావనుల్సకల విద్యాపూర్ణులై సంతత
శ్రీరంజిల్లుమనుందురెప్పుడు ధరిత్రిన్నెల్లి సద్భక్తి ని
న్నారాధించిన యట్టిపుణ్యమున మర్త్యశ్రేణిసీతాపతీ॥ ౯౨

మ॥ తలిదండ్రుల్నరైన చుట్టములు దాతల్మిత్రవర్గంబు వే
ల్పులు నీకన్నను వేఱలేరనుచు నాలోనెంచి నీబంటనై
కొలువన్ వంచనసేయఁజొచ్చితివి లోకుల్మెత్తురా మొక్కజే
తులుగోయన్ వలదైనఁగీర్తి యపకీర్తుల్నీవె సీతాపతీ॥ ౯౩

మ॥ అనయంబున్భవదీయపాదకమలధ్యానామృతంబానుచుం
దనివింజెందని డెందమున్గలిగి సద్యద్భక్తి సేవించుభ
క్తనికాయంబులకీత్రినిన్గనుట కాత్మజ్ఞాన సన్మార్గసా
ధనమెట్లబ్బు భవత్కృపామహిమచేతంగాక సీతాపతీ॥ ౯౪

శా॥ దేవా! లోకశరణ్యమూర్తి! వెసనాదీనత్వమున్వ్యాపఁగా
లేవావంచనచేసినన్నిట్టుల జాలింబెట్టుటెకాని ని
న్నే వేళన్మదినమ్మియుండిన ఫలంబింతయ్యెకానిమ్ము రా
జీవాప్తాన్వయవార్థి సీతకరసీచిత్తంబుసీతాపతీ॥ ౯౫

మ॥ కరిరాజామకరేంద్రుచేతఁబడి దుఃఖస్వాంతుఁడై పల్మరు
న్మొఱవెట్టన్వినివచ్చి బ్రోచుటనిజంబో కల్లయో శాస్త్రముల్
ధరపైఁ బల్కుటఁజేసి నమ్మితి యదార్థంబైన రక్షించు ద
బ్బరయైన న్విడనాడుమేటి కలయింపంబోకు సీతాపతీ॥ ౯౬

మ॥ తొలిపల్కుల్గొనిపోయి సోమకుఁడు సంతోషంబునన్ వార్ధిలో
పలదూరంగని వానిపెంపడఁచి యాప్రాబల్కులన్వేళన
ర్మిలిచే నల్వకొసంగి లోకములు కీర్తింపంగఁజెన్నొందునీ
చెలువంబైతగు మత్స్యరూపమునకున్ జేమోడ్పుసీతాపతీ. ౯౭

శా॥ దట్టంబౌతమిపాలవెల్లిఁదరువన్ దైత్యుల్ సురల్, కవ్వఁపున్
గట్టున్ గ్రుంగ నెలుంగెత్తివరదా! కాపాడుమంచున్ మొఱల్
వెట్టన్ గట్టుబిరాననెత్తితివి తాఁబేల్వేసమున్బ్రాని నీ
మెట్టుందమ్ములఁ గొల్చువారి కరుదేమేలౌట సీతాపతీ॥ ౯౮

మ॥ కలనన్ దన్నెదిరించలేరనుచుఁ దాఁగర్వించి ముల్లోకముల్
గలయందిమ్మరుచుండి నేల యవలీలంజుట్టి గొంపోవ ది
ట్టలుకన్ బట్టి హిరణ్యనేత్రుని వరాహాకారమైత్రుంచి భూ
వలయం బెప్పటియట్లనుంచితివి భాస్వత్కీర్తి సీతాపతీ॥ ౯౯

మ॥ హరినీస్తంభములోనఁ జూపుమని ప్రహ్లాదుం గరంబాపదన్
బరపన్ ఘోరనృసింహమూర్తివయి స్తంభంబందుజనించి ని
ర్జరులగ్గింపఁగ నాహిరణ్యకశిపున్ సంహారమున్ జేయవే?
ధరనీభక్తులసాధ్యులేరకయినన్ దండింపసీతాపతీ॥ ౧౦౦

మ॥ తలపోయన్ జగదేకదాతవు మహాత్మా! మబ్బువార్వంపురా
కలుముల్ గెంటకయుండఁజేయుటకు లోకఖ్యాతియేనట్లుగాఁ
బలిచేదానము నేలమూడడుగులున్ బ్రార్థించి గైకొన్న నీ
చెలువంబై తగువామనాకృతికి నేజేమోడ్తుసీతాపతీ॥ ౧౦౧

మ॥ అవనీనాథులఁ బల్మరు న్వెదకి రోషాయత్తవిస్ఫూర్తిసా
హవలీలందెగఁగూల్చవే నిజకుఠారామోఘధారాహతిన్
భవదీయాద్భుతకీర్తిచంద్రికలు దిగ్భాగంబులంబర్వ భా
ర్గవరామాకృతిఁదాల్చి మోదమున భక్తత్రాణ సీతాపతీ॥ ౧౦౨

మ॥ జలజాప్తకులంబునందుదయమై సత్యస్వరూపంబు చె
న్నలరన్ లోకములెల్లబ్రోచుచు నిశాతామోఘకాండంబులన్
గలనన్ రావణకుంభకర్ణులను లోకఖ్యాతిగాఁద్రుంచి ని
ర్మలసత్కీర్తిఁ బ్రసిద్ధికెక్కితివి శ్రీరామాఖ్య సీతాపతీ॥ ౧౦౩

మ॥ యదువంశంబునఁ గోర్కెదీర నుదయంబై రామకృష్ణాఖ్యలన్
ముదమొప్పన్ శిశుపాలకంసమురచాణూరాదివిద్వేషులన్
గదనక్షోణినిద్రుంచి లోకములకున్ గౌతూహలంబిచ్చి నె
మ్మదిఁ జెన్నొందవె భూరికల్మషవిరామా! రామ! సీతాపతీ॥ ౧౦౪

మ॥ అతిచోద్యంబుగ నప్పురాసురులభార్యల్ వేడ్కఁగావించు స
ద్వ్రతముల్ మోసముగాఁగఁజేసియు సముద్యత్కీర్తిచే నిర్జర
ప్రతతుల్సన్నుతిసేయఁగానెగడు నీబౌద్ధావతారంబు సం
తతమున్ బ్రోచునుగాక నాదురితచింతల్బాపి సీతాపతీ॥ ౧౦౫

మ॥ దురితస్వాంతులసత్యవాదులగుమర్త్యుల్ ధాత్రిజన్మించి సం
కరవర్గంబయి పాపశాఖులుల గిన్కన్ ద్రుంచి ధర్మంబు సు
స్థిరతన్ నిల్పవె కల్కిమూర్తివయి రాజీవాసనస్తుత్య భా
స్కరవంశాంబుధిపూర్ణశీతకర భక్తత్రాణ సీతాపతీ॥ ౧౦౬

మ॥ స్వర్ణక్ష్మాధరధీర నీగుణకథాజాలంబు సద్భక్తిచే
వర్ణింపన్ మదిగోరి యీశతకమేవాక్రుచ్చితిన్ దీనిసం
పూర్ణానుగ్రహదృష్టిఁగైకొని ధరన్ బోషించిసాయుజ్యసౌ
ఖ్యార్ణోరాశినిదేల్చుమీఁద రఘువర్యారామ సీతాపతీ॥ ౧౦౨

మ॥ పుడమిన్ సాహెబురాణవంశకలశాంభోరాసి సంపూర్ణచం
ద్రుఁడు వీరన్నకు రాజమాంబకు సుపుత్రుండైనరామన్న సొం
పడరంగా శతకంబొనర్చియు సముద్యద్భక్తి నర్పించెఁ బ్రే
ముడిచేఁ గైకొని ప్రోవుడెప్పుడును లేముల్బాపి సీతాపతీ॥ ౧౦౩

సీతాపతిశతకము

సర్వము

సంపూర్ణము.

మంగళహారతులశతకము.

శ్రీ సావిత్రీపత్త్రికాధిపురాలగు శ్రీమతి పులుగుర్త లక్ష్మీనరసమాంబగారిచే రచింపఁబడిన నూరు మంగళహారతులుగల ఈగ్రంథము చక్కని పెద్దఅక్షరములతో దళసరికాగితముల పైన ముద్రింపించియున్నారము. మంచి ఎన్నికమట్లలో వ్రాయబడియున్నది. ఆర్మోనియముమీాదను ఫిడేలుమీాదను గాత్రముతోను పాడుకొనుటకు ప్రతిమంగళహారతికిని లక్షణయుక్తమైన స్వరము వేయబడియున్నది. సాధారణముగ గురువులేకయె స్వయముగపాడుకొనుటకుగల అన్నివీలులతో దీనినిముద్రింపించినారము. 110 పుటలుగల పెద్దపుస్తకము.

వెల రు 0-8-0 లు.

ఈపుస్తకమె స్వరముతోగాక మంగళహారతులుమాత్రమె ముద్రింపంచినారము. వెల రు 0-4-0 లు.

శ్రీ

సావిత్రి.

ఇది హిందూదేశస్త్రీలకు మహోపయోగమగునట్లుగా కాకినాడయందు శ్రీమతి పులుగుర్త లక్ష్మీనరసమాంబగారిచేఁ బ్రకటింపఁబడు మాసపత్త్రిక. ఈపత్త్రికయందు విద్యనేర్చుకొనుచున్న చిన్నబాలికలకును, విద్యావతులగుస్త్రీలకును, మఱియితరులకునెల్లఱకు, నుపయోగమగువ్యాసములు, కీర్తనలు, పద్యగ్రంథములు, చారిత్రములు, పటములు మున్నగునవి ప్రచురింపఁబడుచుండును. సంవత్సరమునకు రు 1-0-0.

వలయువారు:—శ్రీ సావిత్రీ ముద్రాక్షరశాల, కాకినాడకు వ్రాసికొనిన బడయగలరు.

13403